# ఏపీలో నైపుణ్య రాజధాని

- ప్రణాళికాబద్ధ నగర నిర్మాణంపై సలహా కమిటీ ఏర్పాటు
- ఛైర్మన్‌గా పురపాలక మంత్రి నారాయణ

ఈనాడు – హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించే రాజధానిని నైపుణ్యం కలిగిన నిపుణుల నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమగ్ర ప్రణాళికతో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన స్ఫూర్తిమంతమైన రాజధానిని నిర్మించాలని భావిస్తోంది. ఈ నగరానికి నైపుణ్యం కలిగిన నిపుణులను ఆకర్షించే సత్తా ఉండాలని తలపోస్తోంది. నూతన రాజధాని నిర్మాణంలో పలు కీలక నిర్మాణాలు, రాజ్‌భవన్, హైకోర్టు, ప్రభుత్వ సచివాలయం, శాసనసభ, శాసనమండలి ఇతర మౌలిక సదుపా



యాలన్నీ ఏర్పాటు చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసేందుకు ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించింది. ప్రభుత్వానికి కాలపరిమితితో కూడిన లక్ష్యాలతో నివేదిక ఇవ్వాలని ఈ కమిటీ సూచించింది. కమిటీని ఏర్పాటు చేస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి డి. సాంబశివరావు ఉత్తర్వులు జారీ చేశారు.

**కమిటీ సభ్యులు వీరే:** రాజధాని నిర్మాణ సలహా కమిటీ ఛైర్మన్‌గా పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ ఉంటారు. సభ్యులుగా రాజ్యసభ సభ్యుడు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (వై.ఎస్.చౌదరి), గుంటూరు లోక్‌సభ సభ్యుడు గల్లా జయదేవ్, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, జీవీకే గ్రూపు నుంచి జీవీ సంజయ్ రెడ్డి, జీఎంఆర్ గ్రూపు నుంచి బొమ్మిడాల శ్రీనివాస్, నూజివీడు సీడ్స్ లిమిటెడ్ ఛైర్మన్ ఎం.ప్రభాకర రావు, పీపుల్ క్యాపిటల్ ఛైర్మన్ చింతలపాటి శ్రీనివాస రాజు ఉంటారు. ఈ కమిటీకి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి డి. సాంబశివరావు సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. వీరితో పాటు జాతీయ, అంతర్జాతీయ నిపుణులుంటారు.

## వీటిపై కమిటీ సలహాలివ్వాలి

- నైపుణ్యం కలిగిన నిపుణులను ఆకర్షించేలా భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ప్రణాళికా రాజధాని అభివృద్ధి.
- ఉన్నతమైన ప్రమాణాలతో (మిగతా 2లో)